చేంజ్‌మేకర్స్‌లో సిద్దిపేటకు నాలుగు అవార్డులు

సిద్దిపేట, డిసెంబర్ 19 : సిద్దిపేట మున్సిపాలిటీ పేరు మరోసారి జాతీయస్థాయిలో మార్మోగింది. మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు దిశా నిర్దేశంలో సిద్దిపేట మున్సిపాలిటీలో చేపట్టిన బృహత్తర కార్యక్రమాలకు జాతీయస్థాయిలో మరోసారి గుర్తింపు లభించింది. గురువారం కేంద్ర హౌసింగ్ అండ్ అర్బన్ ఎఫైర్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని సెంటర్ ఫర్ సైన్స్ ఎన్విరాల్‌మెంట్ నిర్వహించిన దిచేంజ్ మేకర్ సదస్సులో సిద్దిపేట మున్సిపాలిటీకి నాలుగు అవార్డులు వచ్చాయి. వీటితోపాటు మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్‌కు ప్యానల్ డిస్కర్షన్ మెంబర్‌గా ఆహ్వానం అందింది. పట్టణంలో 3500 సేంద్రియ ఎరువులు తయారు చేస్తున్నామని చెప్పారు. సదస్సులో కమిషనర్ ఆశ్రిత్ కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వనిత అవార్డును స్వీకరించారు.

హుస్నాబాద్ మున్సిపాలిటీకి..

హుస్నాబాద్‌టౌన్, డిసెంబర్ 19 : హుస్నాబాద్ మున్సిపాలిటీకి మరోసారి అవార్డును అందుకున్నది. ఇప్పటికే పలు అవార్డులను సొంతం చేసుకున్న హుస్నాబాద్ మున్సిపాలిటీ చేంజ్‌మేకర్స్ అవార్డును సొంతం చేసుకున్నది. సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో ఉత్తమప్రతిభను కనబరిచి హుస్నాబాద్ అవార్డుకు ఎంపికైంది. ఢిల్లీలోని సిల్వర్ హోక్ హాల్‌లో హుస్నాబాద్ మునిసిపాలిటీ తరపున ఎన్విరాల్‌మెంట్ ఇంజినీర్ దయ్యాల రవి కుమార్ అవార్డును సీఎస్ఈ డైరెక్టర్ డాక్టర్ సునీత చేతుల మీదుగా అందుకున్నారు.

అవార్డు అందుకుంటున్న మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్

సమస్యల పరిష్కారానికి కలెక్టర్‌కు వినతి

గజ్వేల్, డిసెంబర్ 19 : బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కారించాలని కోరుతూ గురువారం కలెక్టరేట్‌లో కలెక్టర్ మనూ చౌదరిని కలిసి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నిఖత్ అంజుమ్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌గౌడ్, ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌రెడ్డి, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు కవిత, దేవదాసు, కనకయ్య, ప్రవీణ్ కలిసి వినతిపత్రం అందజేశారు. బాలుర హబ్‌లో నలుగురు నైట్ వాచ్‌మెన్లను నియామించాలని, అసంపూర్తిగా ఉన్న అడిటోరియాన్ని పూర్తి చేయించాలన్నారు. కంపౌండ్ వాల్ ఎత్తు పెంచాలని, హబ్‌లో స్పీడ్ బ్రెకర్లను ఏర్పాటు చేయాలని కోరారు. పోలీసులు పెట్రోలింగ్ చేసేలా చూడాలని కోరారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లోని కళాశాలల సిబ్బంది

ప్రారంభానికి కోర్టు భవనాన్ని సిద్ధం చేయాలి

చేర్యాల, డిసెంబర్ 19 : చేర్యాల పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు సివిల్(సెషన్) కోర్టు భవనాన్ని ప్రారంభానికి సిద్ధం చేయాలని సిద్దిపేట జిల్లా న్యాయమూర్తి రమాదేవి, జిల్లా కలెక్టర్ మనుచౌదరి అధికారుల ఆదేశించారు. గురువారం చేర్యాల పట్టణంలోని పాత ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేయబోయే జూనియర్ సివిల్ కోర్టు సివిల్ (సెషన్) కోర్టు భవనాన్ని పరిశీలించారు. హైకోర్టు ప్రముఖులతో ప్రారంభమైనందున భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఏసీపీ సతీశ్‌కు సూచించారు. సిద్దిపేట ఆర్డీవో సదానందం, డీఎల్‌పీవో మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ నాగేందర్, ఎంపీడీవో మహ్మద్ అలీ, పోలీస్ అధికారులు ఉన్నారు.

కోర్టు భవనాన్ని పరిశీలిస్తున్న జిల్లా న్యాయమూర్తి రమాదేవి

జాలపల్లిలో ఇసుక డంప్‌లు సీజ్

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్19 : ధూళిమిట్ట మండలంలోని జాలపల్లిలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌లను గురువారం సీజ్ చేసినట్లు ఆర్ఐ రవీందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడారు. జాలపల్లి మోయతుమ్మెద వాగు నుంచి గ్రామానికి చెందిన మెతుకు రామకృష్ణారెడ్డి ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా 16 ట్రాక్టర్ల ఇసుకను తవ్వి తన వ్యవసాయ బావి వద్ద నిల్వ చేసినట్లు తెలిపారు. దీంతో మద్దూరు ఎస్సై షేక్ మహబూబ్ ఆధ్వర్యంలో పోలీసులు ఆడంపులను స్వాధీనం చేసుకొని తమకు అప్పగించడంతో సీజ్ చేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై సౌజన్య, కానిస్టేబుళ్లు ఉన్నారు.

నానో యూరియాతో పంటలకు ఎంతో మేలు

చిన్నకోడూరు, డిసెంబర్ 19 : నానో యూరియా, డీఏపీ వినియోగంతో తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు వస్తున్నాయని ఇఫ్కో స్టేట్ సేల్స్ మేనేజర్ కృపా శంకర్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన చిన్నకోడూరులోని రైతు వేదికలో గురువారం నానో యూరియా, డీఏపీ వినియోగంపై తొగుట, రాయపోల్ ఎఫ్పీసీ సంఘం సభ్యులకు గురువారం అవగాహన కల్పించారు. చౌడారంలో రైతులకు నానో యూరియా, డీఏపీ వినియోగంపై క్షేత్ర పరిశీలనతో వివరించారు. ఇఫ్కో జిల్లా సేల్స్ మేనేజర్ చంద్రబాబు, శాస్త్రవేత్త నరేశ్, తొగుట ఎఫ్పీసీ చైర్మన్ జీడిపల్లి రాం రెడ్డి, ఏకలవ్య ఫౌండేషన్ ఏరియా కో-ఆర్డినేటర్ సంతోష్, ఎఫ్పీ సీ డైరెక్టర్ ఎల్లాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న మేనేజర్ కృపా శంకర్

కొరివి కృష్ణ స్వామికి నివాళి

చిన్నకోడూరులో నివాళులర్పిస్తున్న ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్

చిన్నకోడూరు, డిసెంబర్ 19 : హైదరాబాద్‌ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన మహోన్నతమైన వ్యక్తి కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ అని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో ముదిరాజ్ ఫంక్షన్ హాల్‌లో కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముదిరాజ్ హక్కుల కోసం పోరాటం చేసిన గొప్ప పోరాటయోధుడన్నారు. నాయకులు జంగిటి ఆనందం, చెరుకు నారాయణ, ఇట్టమేన శ్రీశైలం, ఇట్టమేన బాబు, యువ నాయకులు పడితే లింగం, కొత్త బాలరాజ్, రాగిరి చంద్రం, నిమ్మల శేఖర్, బాల్లింగ్ రమేశ్, చెరుకు ఎల్లేశ్, యాట పెద్ద రాజు, గడ్డమీది రాజేశం, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

యువత భాగస్వాములు కావాలి

మిరుదొడ్డి, డిసెంబర్ 19 : డ్రగ్స్ రహిత దేశంగా భారత్ మార్చడానికి యువత కృషి చేయాలని ఇక్రిశాట్ రిటైర్డ్ సైంటిస్టు హన్మంతరావు అన్నారు. బీఆర్ఎస్ నాయకుడు, రన్‌ఫర్ యాంటీ డ్రగ్స్ వ్యవస్థాపక చైర్మన్ తోట కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం మల్లుపల్లిలో టూకే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా ఇక్రిశాట్ రిటైర్డ్ సైంటిస్టు హ న్మంత రావు హాజరై మాట్లాడారు. పల్లెల్లోని గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలకు యువత తీసుకోకుండా కుటుంబాలతో కలిసి ఆరోగ్య వంతమైన జీవితాన్ని గడుపాలన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాల్‌రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యనారాయణ, నాయకులు నర్సింహారెడ్డి, రాజిరెడ్డి, లింగం, కుమార్, యాదగిరి పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న ఇక్రిశాట్ రిటైర్డ్ సైంటిస్టు హన్మంత రావు

చెస్ పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

గజ్వేల్, డిసెంబర్ 19 : జిల్లా స్థాయి సీఎం చెస్‌కప్ టోర్నీని గురువారం గజ్వేల్‌లో నిర్వహించారు. ఈ పోటీల్లో బాలుర విభాగంలో సుశాంత్, చిద్విలాస్, బాలికల విభాగంలో వర్షిత, మాధవి ప్రతిభ చూపడంతో వారికి ఆర్డీవో చంద్రకళ బహుమతులను ప్రదానం చేశారు. ఈ పోటీలను ఉదయం మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఏఎంసీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ ప్రారంభించారు. కార్యక్రమంలో చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్, పీఈటీలు ఏలియాస్‌రావు, నగేశ్, భవిత, రేఖ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న ఆర్డీవో చంద్రకళ

గ్రామాల విలీన ప్రక్రియను వేగవంతం చేయాలి

హుస్నాబాద్‌రూరల్, డిసెంబర్ 19 : అక్కన్నపేట మండలం నుంచి హుస్నాబాద్ మండలంలో నూతనంగా కలిపే గ్రామాల ప్రక్రియను వేగవంతం చేయాలని బీఆర్ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గౌరవెల్లి, గోవర్ధనగిరి, రేగొండ, బొడిగెపల్లి గ్రామాలను అక్కన్నపేటలో ఉండటం వల్ల ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే హుస్నాబాద్ మండలంలోని కలపాలని దీని వల్ల ఆ గ్రామాల ప్రజలకు దూరభారం తగ్గుతుందన్నారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ విషయంపై దృష్టి సారించి విలీన ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు.

ముంపు గ్రామాల నిర్వాసితులకు అండగా నిలవాలి

గజ్వేల్, డిసెంబర్ 19: మల్లన్నసాగర్ ముంపు గ్రామాల ప్రజలకు అండగా నిలబడి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపాలని సీపీఐ రాష్ట్ర నాయకుడు చాడా వెంకట్‌రెడ్డికి ముంపు గ్రామాల బాధితులు గురువారం వినతిప త్రం అందజేశారు. ప్రభుత్వం నుంచి తమకు రావాల్సిన ప్యాకేజీలు, నష్టపరిహారం త్వరగా అందేలా చూడాలని కోరారు. యువతకు ప్లాట్ల పంపిణీ త్వరగా చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి పవన్, గజ్వేల్ నియోజకవర్గ కార్యదర్శి శివలింగు కృష్ణ, పోచయ్య, రమేశ్, కనకయ్య, బాలయ్య, కరుణాకర్ పాల్గొన్నారు.

చాడా వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ముంపుగ్రామాల ప్రజలు

సమ్మెలో ఉద్యోగులు.. కార్యాలయానికి తాళాలు

తొగుట, డిసెంబర్ 19 : సమగ్ర శిక్షా అభియాన్ ఉద్యోగుల సమ్మెతో విద్యపై తీవ్ర ప్రభావం పడుతోంది. గురువారం తొగుటలోని మండల వనరుల కేంద్రం తెరచు కోలేదు. ఈ కార్యాలయంలో పని చేసే సమగ్ర శిక్షా ఉద్యోగులంతా సిద్దిపేటలో జరుగుతున్న సమ్మెకు వెళ్లారు. దీంతో ఈ కార్యాలయాన్ని తెరిచేవారు కరవయ్యారు. పక్కనే ఉన్న తొగుట మండల కేంద్రంలో ఉన్న కేజీబీవీల్లోనూ చదువులు సాగడం లేదు.. రొటేషన్ పద్ధతిలో ముగ్గురు చొప్పున ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తూ విద్యార్థినులను పర్యవేక్షిస్తున్నారు.

ఆయిల్ పామ్ పంటపై రైతులకు అవగాహన

చేర్యాల, డిసెంబర్ 19 : మండలంలోని ముస్త్యాల రైతు వేదికలో ఆయిల్ పామ్ పంటపై ఉద్యానవన సబ్సిడీపై రైతులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు చేర్యాల, కొమురవెల్లి మండలాల రైతులు హాజరయ్యారు. మండల ఉద్యానవన శాఖ అధికారిని కౌసల్య, కొమురవెల్లి మండల వ్యవసాయశాఖ అధికారి వెంకట్రావమ్మ, చేర్యాల ఏవో బోగేశ్ పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో..

మిరుదొడ్డి, డిసెంబర్ 19 : గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు అయిల్‌పామ్‌ను తోటను సాగు ఆర్థికంగా ఎదగాలని ఏవో బోనాల మల్లేశం అన్నారు. చెప్యాలలో అయిల్‌ఫెడ్, ఉద్యావన శాఖ అధికారులతో కలిసి అయిల్ పామ్ తోటను పరిశీలన చేశా రు.

జగదేవపూర్‌లో..

జగదేవపూర్,డిసెంబర్19 : ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం పోత్సాహాలను అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల నిజిల్లా వ్యవసాయ అధికారి రాధిక, ఉద్యానవనశాఖ అధికారి సువర్ణలు తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులతో ఏర్పాటు చేసిన ఆయిల్‌పామ్ అవగాహన సదస్సులో వారు మాట్లాడి పలు సూచనలు చేశారు.

మిరుదొడ్డి : చెప్యాలలో అయిల్‌పామ్ తోటను పరిశీలన చేస్తున్న ఏవో మల్లేశం

దైవ దర్శనానికి వెళ్లి వస్తూ, తిరిగిరాని లోకాలకు

జగదేవపూర్, డిసెంబర్19 : స్నేహితులతో కలసి దైవదర్శనానికి వెళ్లిన వ్యక్తి తిరిగి వస్తూ గుండెపోటుతో మృతి చెందారు. జగదేవపూర్ గ్రామానికి చెందిన పనుగట్ల నగేశ్ (48) గురువారం ఉదయం మధురైలో మృతి చెందాడు. కుటుంబ సభ్యులు బంధువులు తెలిపిన వివరాల మేరకు.. నగేశ్ (అయ్యప్ప మాలవేయలేదు) మిత్రులతో కలిసి ఈనెల 15న సాయంత్రం శబరిమలై బయలుదేరి వెళ్లారు. గురువారం తెల్లవారు జామున గుండె పోటు రావడంతో స్నేహితులు దవాఖానకు తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోస్టుమార్టం అనంతరం తీసుకవస్తున్నారు. జగదేవపూర్‌లో శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలి

బెజ్జంకి, డిసెంబర్ 19: సీపీఐ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త సైనికుల మాదిరిగా పని చేయాలని సీపీఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో పార్టీ మండల కౌన్సిల్ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 26న ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, ఆరోజు గ్రామాగ్రామన పార్టీ జెండా ఆవిష్కరించాలని తెలిపారు. అనంతరం మండలంలోని తిమ్మాయ్యపల్లి, గుగ్గిళ్ల గ్రామాల్లో నిర్మిస్తున్న ఇథనాల్ పరిశ్రమను సందర్శించారు. ఇథనాల్ అనుమతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి మంద పవన్, మండల కార్యదర్శి బోనగిరి రూపేశ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు పొతిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఏఐఎస్ జిల్లా అధ్యక్షుడు సంగెం మధు, నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

అక్రమ కేసులతో గొంతునొక్కాలని చూస్తున్న ప్రభుత్వం

మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్, డిసెంబర్ 19: అక్రమ కేసులతో ప్రతిపక్ష నేతల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసి ప్రశ్నించే గొంతులని నొక్కేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుందని గజ్వేల్ ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. ఈసందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మక ఈవెంట్ ఫార్ములా ఈ రేస్‌ను హైదరాబాద్‌లో నిర్వహించి నగరానికి ప్రపంచ ఖ్యాతిని చా టారన్నారు. ఫార్ములా ఈ రేస్ విషయంలో శాసనసభలో కులంకూషంగా చర్చించి నిజా న్ని నిగ్గుతేల్చాలని బీఆర్ఎస్ కోరినప్పటికీ చర్చకు అవకాశం ఇవ్వకుండా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం దుర్మార్గమన్నారు. ఇచ్చి న హామీలను నెరవెర్చాలని నిలదీస్తే జీర్ణించుకోలేక అక్రమంగా బీఆర్ఎస్ కార్యకర్తలపై కూడా కేసులు నమోదు చేయిస్తుందన్నారు. సమావేశంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పాల రమేశ్‌గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు అహ్మద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

రామ, శివ లిఖిత కరపత్రాలు ఆవిష్కరణ

గజ్వేల్, డిసెంబర్ 19 : రామకోటి సంస్థ ఆధ్వర్యంలో శృంగేరి పీఠం వారి రామ, శివ లిఖిత కరపత్రాలను గురువారం ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళిల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి మాట్లాడుతూ రామరాజు చేస్తున్న ఆధ్యాత్మిక సేవలను గుర్తించి శృంగేరిపీఠం వారు చేపట్టిన రామ, శివ లిఖిత మహాయజ్ఞంలో పాల్గొనే అవకాశాన్ని కల్పించడం చాలా గొప్ప విషయమని, కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో సామాజిక సమరత వేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆకుల నరే శ్ బాబు, కౌన్సిలర్ చందనారవీందర్, రామచంద్రం, మెట్రాములు, సత్యనారాయణ త దితరులు పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

మర్కూక్, డిసెంబర్ 19 : మండలకేంద్రానికి చెందిన కాశమైన రాములమ్మకు రూ,49వేలు, కొడారి నగేశ్‌కు రూ.11 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను గురువారం ఎమ్మెల్సీ యాదవరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. పేదలకు ఆపదలో సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందన్నారు.

గజ్వేల్‌లో..

గజ్వేల్, డిసెంబర్ 19 : మాజీమంత్రి హ రీశ్‌రావు సహకారంతో సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని మండల పరిధిలోని కొల్గూర్ మాజీ ఎంపీటీసీ గొడుగు జ్యోతిస్వామి అన్నారు. గురువారం గ్రామానికి చెందిన నీరుడి నవీన్ కుమార్‌కు రూ.60 వేలు, కురుమ అంజయ్యకు రూ.42 వేల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. గ్రామ కమిటీ అధ్యక్షుడు నరేశ్, గొల్ల స్వామి, పురం ఆంజనేయులు, ప్రభాకర్, శివయ్య, రాజు, సురేందర్, ఆగయ్య పాల్గొన్నారు.

రాయపోల్‌లో..

రాయపోల్, డిసెంబర్ 19 : అపదలో ఉన్నవారికి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తున్నదని బీఆర్ఎస్ యువజన నాయకుడు రాజిరెడ్డి అన్నారు. మండల పరిధిలో లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. అరికెల పెంటయ్య రూ. 33 వేల, వడ్డేపల్లి గ్రామానికి చెందిన జయమ్మకు 43 వేలు మంజూరయ్యాయి. నాయకులు మహ్మద్ రఫీ, గురు ప్రసాద్, పుట్ట నవీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ధృవపత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

కేంద్ర హోంమంత్రి వెంటనే రాజీనామా చేయాలి

సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

సిద్దిపేట డిసెంబర్ 19 : పార్లమెంట్‌లో బీఆర్ అంబేద్కర్‌పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన హోంమంత్రి అమిత్ షా వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. అంబేద్కర్‌పై అమిత్ షా వాఖ్యాలను నిరసి స్తూ సిద్దిపేట పాత బస్టాం డ్ అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు రాజ్యాంగంపై దాడి చేయడమేనన్నారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని దేశ ప్రజలకు పార్లమెంట్ సాక్షిగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి, రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జగదేవపూర్‌లో..

జగదేవపూర్, డిసెంబర్19 : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అనుచిత వ్యాఖ్యలు చయడం సిగ్గు చేటని బీఆర్ఎస్ మండల యువనాయకుడు మచ్చగణేశ్ విమర్శించారు. గురువారం జగదేవపూర్‌లో ఆయన మాట్లాడుతు అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే తను మంత్రి పదవిలో ఉన్న అనే సోయి లేకుండా రాజ్యాంగాన్ని రాసిన మహోన్నత వ్యక్తిని తక్కువ చేసి మాట్లాడటం విచారం అన్నారు. విమర్శించిన వ్యక్తులు అంబేద్కర్ విగ్రహం వద్ద దండం పెట్టి క్షమాపణలు కోరాలని సూచించారు.

సిద్దిపేటలో..

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 19 : భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేసిన అనుచిత వాఖ్యలను నిరసిస్తూ సిద్దిపేట ఎస్సీ,ఎస్టీ న్యాయవాద అసోసియేషన్ కోర్టు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీని చేపట్టారు. న్యాయవాదులు యాదగిరి బాబురావు, పత్రి ప్రకాశ్, ప్రసాద్, ప్రవీణ్,అరుణ,రాజ్‌కుమార్, పర్వతం, వెంకటేశ్, శ్రీనివాస్,రాజేశ్, వినయ్ పాల్గొన్నారు

అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

మాజీ ఎస్సై జాన్‌విల్సన్‌కు నివాళి

హుస్నాబాద్, డిసెంబర్ 19 : మాజీ ఎస్సై జాన్ విల్సన్ 33వ వర్ధంతిని హుస్నాబాద్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జాన్ విల్సన్ విగ్రహానికి హుస్నాబాద్ ఏసీపీ సతీశ్, ఎస్సై మహేశ్, ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు బోయిని ఎల్లయ్య నివాళులర్పించారు. అనంతరం 200ల మంది పేద వృద్ధ మహిళలకు నూతన వస్త్రాలను అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


జాన్‌విల్సన్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సిబ్బంది

ఆటో దగ్ధం

కొండపాక(కుకునూరుపల్లి), డిసెంబర్ 19 :కొండపాక మండలంలోని సిరసనగండ్లలో ఎర్రవెల్లి సాయి బాబా రోజు మాదిరిగానే తన ఆటో బుధవారం రాత్రి తన ఇంటి ముందు పెట్టాడు. ఉదయం లేచి చూసే సరికి ఆటో పూర్తిగా దగ్ధమైంది. గురువారం సాయిబాబా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కుకునూరుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు ఫ్లాగ్ మార్చ్

సిద్దిపేట టౌన్, డిసెంబర్ 19 : శాంతి భద్రతల పరిరక్షణ ప్రజలకు మేమున్నామని భరోసా కల్పించేందకు ఫ్లాగ్‌మార్చ్ కవాత్ అని సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధ అన్నారు. ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాత్‌ను సిద్దిపేట పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద గురువారం జెండా ఊపి సీపీ అనురాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి జిల్లాకు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ వచ్చాయన్నారు. శాంతి భద్రతలు, మతఘర్షణలు, తదితర సంఘటనలు తలెత్తినప్పుడు ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ రంగలోకి దిగి అదుపులోకి తెస్తాయన్నారు. కార్యక్రమంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ డిప్యూటీ కమాండెంట్ బగేల్, సిద్దిపేట ఏసీపీ మధు, సీఐలు హరిబాబు, మల్లేశ్వరరావు, వాసుదేవారావు, ఉపేందర్, విద్యాసాగర్, ప్రవీణ్‌కుమార్, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాత్‌లో సీపీ అనురాధ

ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాత్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న సీపీ అనురాధ

ఆర్థికాభివృద్ధికి రుణాలు అందివ్వాలి

సిద్దిపేట కలెక్టరేట్,డిసెంబర్19: జిల్లా ప్రజల ఆర్థిక అభివృద్ధికి బ్యాంకు రుణాలు అందివ్వాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ బ్యాంకర్లకు సూచించారు. గురువారం ఐడీవోసీ సమావేశ మందిరంలో లీడ్ బ్యాంకు ఆధ్వర్యంలో జిల్లా స్థాయి బ్యాంకర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్దిదారులకు నిర్దేశిత లక్ష్యం మేరకు చేరేలా స్వయం ఉపాధి రుణాలను సకాలంలో అందించాలన్నారు. కార్యక్రమంలో ఎల్‌డీఎం హరిబాబ్, డీఆర్డీవో జయదేవ్, అధికారులు , బ్యాంకర్లు పాల్గొన్నారు.

చేర్యాలను రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు వినతి

మద్దూరు(ధూళిమిట్ట), డిసెంబర్19 : చేర్యాలను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కోరుతూ మండల నాయకుడు గుండెగోని మల్లేశం ఆధ్వర్యంలో వల్లంపట్ల గ్రామస్తులు గురువారం తహసీల్దార్ రహీమ్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. నాయకులు వేల్పుల ప్రకాశం, రవి, లింగం, సత్తయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొగులయ్య మృతికి సంతాపం

హుస్నాబాద్‌టౌన్, డిసెంబర్ 19 : జానపదకళాకారుడు మొగులయ్య మృతి పట్ల గురువారం తెలంగాణ దళిత జేఏసీ రాష్ట్ర చైర్మన్ బత్తుల చంద్రమౌళి సంతాపం వ్యక్తం చేశారు. మొగులయ్య మరణం సాహిత్య, కళారంగానికి తీరనిలోటని ఆయన పేర్కొన్నారు. అనతికాలంలోనే తెలంగాణలో పేరుసంపాదించిన మొగులయ్య మృతితో కళారంగాం శోకసముద్రంలో మునిగిపోయిందని చంద్రమౌళి తెలిపారు.

పరీక్ష ప్యాడ్లు అందజేత

చేర్యాల, డిసెంబర్ 19 : ఉల్లెంగల సేవా ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఉల్లెంగల ఏకానందం కుమారుడు నవీన్ పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని వీరన్నపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు బీఆర్ఎస్ సోషల్ మీడియా మండలాధ్యక్షుడు బంగారిగల్ల కిరణ్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎల్లమ్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

కొమురవెల్లి, డిసెంబర్ 19 : కొమురవెల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. డీఈవో మంకాల ముఖేశ్, ఎంఈవోగా వల్లకాటి మహాలక్ష్మితో పాటు పలువురు ఉపాధ్యాయులుగా ఒక్కరోజు విధులు నిర్వహించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం బహుమతులు అందజేశారు.

నాచగిరి హుండీ లెక్కింపు

వర్గల్,డిసెంబర్19 : ప్రసిద్ధపుణ్యక్షేత్రం నాచగిరిశ్రీలక్ష్మీనృసింహస్వామి దేవాలయం హుండీ లెక్కింపును గురువారం దేవాదయశాఖ ఉమ్మడి జిల్లా సహాయ కమిషనర్ చంద్రశేఖర్ పర్యవేక్షణలో సిబ్బంది చేపట్టారు.మొత్తం 87 రోజులకు రూ. 16.84 లక్షల ఆదాయం వచ్చిందని ఈవో అన్నపూర్ణ తెలిపారు. సిబ్బంది సుధాకర్ గౌడ్, పాండు, నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కొండపోచమ్మ ఆలయం వద్ద వేలం పాట

జగదేవపూర్,డిసెంబర్19 : మండలంలోని తీగుల్‌నర్సాపూర్ ప్రసిద్ద కొండపోచమ్మ దేవాలయానికి సంబంధించి కొబ్బరి కాయలు, అమ్మవారికి పోసే ఒడిబియ్యం తో పాటు 11 రకాలకు సంబంధించి బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి రవికుమార్ తెలిపారు. గురువారం కొండపోచమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఈవో మాట్లాడారు. వేలం పాటులో పాల్గొనే అభ్యర్థులు ఇప్పటికే డిపాజిట్ డీడీలు తీసి ఆలయ కార్యాలయంలో సమర్పించినట్లు తెలిపారు.

జాతీయ స్థాయి నెట్‌బాల్‌కు అనన్య ఎంపిక

అనన్య అభినందిస్తున్న ఉపాధ్యాయులు

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), డిసెంబర్ 19 : అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని ఖాజీపూర్ జడ్పీ పాఠశాలకు చెందిన విద్యార్థిని అనన్య ఎస్‌జీఎఫ్ అండర్-17 నెట్‌బాల్ క్రీడల్లో జాతీయ స్థాయికి ఎంపికయ్యింది. ఈ నెల 11, 12, 13వ తేదీల్లో పంజాబ్ రా ష్ట్రంలోని లూధియానా టౌన్‌లో 68వ నేషనల్ నెట్‌బాల్ టోర్నీ నిర్వహించారు. నెట్‌బాల్ క్రీడలో ప్రతిభను కబర్చిన అనన్యకు క్రీడా సమాఖ్య వారు మెడల్స్‌తో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. గురువారం ఖాజీపూర్ జడ్పీ పాఠశాలలో అన్యనను సన్మానించి అభినందించారు.

PUBLIC NOTICE

The public in general are hereby informed that Smt. Nougari Srilatha Wife of Raju has acquired the property of Open plot bearing No.4 (East side Part) in Sy.No. 78/B/4, area measuring 120.00 Sq.Yds situated at Old GP: Hanuman Nagar, Now Merged in Siddipet Municipality Dist: Siddipet through Registered Sale Deed D.No. 14178 of 2021 SRO Siddipet bounded by: **North:** Plot No. 4/1, **South:** Road 21 Feets, **East:** Road 21 Feets, **West:** Plot No.4, (West side Part) and further informed that it's Original link Registered Sale Deeds bearing D.No. 3537 of 2008 SRO Siddipet Rural and D.No. 8367 of 2013 SRO Siddipet Rural were lost if anybody have any objections/ claims/interests over the said property should inform within (7) days of this publication to me if no objections are received within the above stipulated time, it shall be deemed that there are no objections/ claims/interest, later no objections will be entertained.

Sd/- PINNA RAMULU
Advocate & Notary
TS/1799/1988
H.No.9-4-3, Near Court
Siddipet
Cell: 9849321422